నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం | 29 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఎండాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-సిద్ధిపేట: సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చే ఎండాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విద్యుత్ అధికారులకు సూచించారు. సిద్దిపేటలో ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రాన్సఫర్మర్స్‌కు రైతులు ఇబ్బంది పడుతున్నారని దృష్టికి వచ్చిందని, గత పదేళ్లలో ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి దరఖాస్తు పెట్టిన దాఖల లేదన్నారు. నియోజకవర్గంలో 100 నుంచి 200 వరకు దరఖాస్తులు వచ్చాయని, విఠలపూర్‌లో 30 వరకు, రాంపూర్ గ్రామంలో 15 వరకు ఇలా అన్ని గ్రామాల నుంచి ఈ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు ఉన్నాయని, వేంటనే సమస్య పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సబ్ స్టేషన్‌లో ఇబ్బందులు రాకుండ, ఇంకా ఎక్కడైనా అవసరమగు సబ్ స్టేషన్‌లకి ప్రతి పాదనలు పంపాలన్నారు. విద్యుత్ పోల్స్, స్ట్రీట్ లైట్స్ ఎక్కడ అవసరం ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు. గృహ జ్యోతి రాని వారికి మళ్ళీ వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలకు, రైతులకు ఎప్పటికప్పుడు విద్యుత్ అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. గత ప్రభుత్వంలో రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్ ఇచ్చామని ఎప్పటికప్పుడు మనిటరింగ్ చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ డ్రైవర్‌లతో హరీశ్ రావు ఆత్మీయ పలకరింపు



నవతెలంగాణ-సిద్ధిపేట : సిద్దిపేట టాక్సీ డ్రైవర్లతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆత్మీయంగా వారిని పలకరించారు. సిద్దిపేట అభివృద్ధి 15 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందని, సిద్దిపేట చిన్న బోయిందని, మూగ బోయిందని, ఎమ్మెల్యే మీరు గెలిచిన ప్రభుత్వం లేక అభివృద్ధి ఆగిపోయింది అంటూ, గిరాకీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని డ్రైవర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని బంద్ అయ్యాయి. రియల్ ఎస్టేట్, టాక్సీ డ్రైవర్లు ఇలా అందరు రోడ్డు మీద పడ్డారని, నెలా నెలా వాహనానికి కిస్తీలు కట్టలేకపోతున్నారని డ్రైవర్‌లు రాష్ట్రవ్యాప్తంగా తమ బాధలను వినిపిస్తున్నారని, కొత్త బండి కొనాలంటే ఎలాంటి రుణాలు అందట్లేదని చెబుతున్నారని అన్నారు. గతంలో నెలకు 15 కిరాయిలు వచ్చేవని, ఇప్పుడు నెలకు నాల్గు కిరాయిలు కుడా రావట్లేదని టాక్సీ డ్రైవర్ తమ దృష్టికి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల వాళ్ళు సిద్దిపేట వాసులు అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు.





డేంజర్ క్రైం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో అదుపులేని నేరాలు
- పెరిగిన నేరాలు, ప్రమాదాలు, మారకద్రవ్యాలు
- సంగారెడ్డి జిల్లాలో 32 శాతం పెరిగిన తీవ్రమైన కేసులు
- మెదక్‌లో 14.04 శాతం...సిద్దిపేటలో 5 శాతం
- రోడ్డు ప్రమాదాలు, కిడ్నాప్‌లు, గంజాయి...
- డ్రంక్ అండ్ డ్రైవ్, లూటీ కేసులు అధికమే
- వార్షిక నివేదికలు వెల్లడించిన పోలీస్ బాస్‌లు

ఉమ్మడి మెదక్ జిల్లాలో క్రైం రేట్ దేంజర్‌గా పెరిగింది. మూడు జిల్లాల పోలీస్ అధికారులు వెల్లడించిన వార్షిక నివేదికల్ని పరిశీలిస్తే... సంగారెడ్డి జిల్లాలో గతేదాదితో పోల్చితే ఈ సారి వివిద రకాల నేరాల సంఖ్య ఏకంగా 32 శాతం పెరుగుదల కనిపిస్తుంది. మెదక్ జిల్లానూ గతేదాది కంటే 14.04 శాతం, సిద్దిపేట జిల్లాలో 5 శాతం క్రైం రేట్ పెరిగింది. రోడ్డు ప్రమాదాలు, మృతుల సంఖ్య పెరిగింది. గంజాయి, ఇతర మారకద్రవ్యాల రవాణా, డ్రంక్ అండ్ డ్రైవ్, అత్యాచారాలు, హత్యలు, దొంగతనాల వంటి నేరాల్లో పెరుగుదల పోలీస్ శాఖకు సవాల్‌గా మారుతోంది. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఎంతో ఫర్‌ఫెక్ట్‌గా పనిచేస్తుందని చెప్పుకుంటున్నా వాస్తవ పరిస్థితి మాత్రం నేరాల్ని అదుపు చేయడంతో వైఫల్యాలు కనిపిస్తున్నాయి.

	2023			2024		
జిల్లా	సంగారెడ్డి	మెదక్	సిద్దిపేట	సంగారెడి	మెదక్	సిద్దిపేట
రోడ్డు ప్రమాదాలు	827	562	586	852	568	655
మృతులు	432	223	267	345	302	283
డ్రంక్ అండ్ డ్రైవ్	11404	4740	9713	8676	6563	12681
అత్యాచారాలు	100	35	43	131	48	75
హత్యలు	58	26	23	65	28	25
మొత్తం కేసులు	7236	4187	5931	7563	4871	7563



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పెరిగిన క్రైం రేట్

పోలీస్ శాఖ వెల్లడించిన వార్షిక నివేదిక గణాంకాల్ని పరిశీలిస్తే మూడు జిల్లాల్లోనూ క్రైం రేట్ పెరగడం ఆందోళన కల్గిస్తుంది. 2023లో నమోదైన వివిద రకాల కేసుల కంటే ఈ ఏడాదిలో జరిగిన నేరాల సంఖ్య బాగా పెరిగింది. సంగారెడ్డి జిలాల్లఓ గతేదాదిలో 7236 వివిధ రకాల కేసులు నమోదవ్వగా ఈ ఏడాదిలో 7563 కేసులయ్యాయి. ఇందులో తీవ్రమైన నేరాలు గతేదాది 215 ఉండగా ఈ సారి 283 నమోదవ్వడంతో ఈ విభాగంలో క్రైం రేట్ 32 శాతం పెరుగుదల చూపిస్తుంది. మహిళల అపహరణ కేసుల్లోనూ గతేదాదిలో 39 ఉండగా ఈ ఏడాది 75 కేసులవ్వడంతో 93 శాతం పెరుగుదల ఉంది. అత్యాచారాల కేసుల్లోనూ ప్రమాదకర లెక్కలున్నాయి. గతేదాదిలో 100 అత్యాచార కేసులవ్వగా ఈ సారి 131కి పెరిగింది. మెదక్ జిల్లాలోనూ గతేదాది 4167 వివిద రకాల కేసులవ్వగా ఈ ఏడాది మాత్రం 4871 కేసులు నమోదయ్యాయి. సిద్దిపేట జిల్లాలోనూ గతేదాదిలో 5931 కేసులవ్వగా ఈ ఏడాదిలో 6233 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు జిల్లాల్లోనూ తీవ్రమైన నేరాల్లో పెరుగుదల కనిపిస్తుంది.

రోడ్డు ప్రమాదాల్లో మృత్యుఘోష

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు టెర్రర్ విజృంభిస్తుంది. జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు ఆర్ అండ్ బీ, పీఆర్ రోడ్లపైన కూడా తరచూ ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. అత్యధిక ప్రమాదాలు అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్లు సరిగ్గా లేకపోవడం వంటి కారణాల చేత జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. రోడ్డు ప్రమాదాల లెక్కలు చూస్తే... సంగారెడ్డి జిల్లాలో 2023లో 827 ప్రమాదాలు జరగగా 432 మంది చనిపోగా 781 మంది గాయాలపాలయ్యారు. మెదక్ జిల్లాలో 562 రోడ్డు ప్రమాదాలు జరిగితే 223 మంది చనిపోయారు. సిద్దిపేట జిల్లాలో గతేదాది 586 ప్రమాదాల్లో 267 మంది చనిపోయారు. 2024లో సంగారెడ్డి జిల్లాలో 852 ప్రమాదాల్లో 302 మంది చనిపోగా మెదక్ జిల్లాలో 568 ప్రమాదాల్లో 302 మంది చనిపోయారు. సిద్దిపేట జిల్లాలో 655 ప్రమాదాలు జరగగా 283 మంది చనిపోయారు.

అదుపులేని తాగుడు

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ ప్రయత్నించింది. ఆ మేరకు కేసుల నమోదు, జరిమానాలు, జైలు శిక్షలు కూడా పెరిగాయి. ముఖ్యంగా యూత్ విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు. ఫలితంగా ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. 2023 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లాలో 11404 కేసులు నమోదు చేసి 39 మందిని జైలుకు పంపారు. మెదక్ జిల్లాలో 4740 కేసులు నమోదు చేశారు. 10 జైలుకెళ్లారు. సిద్దిపేట జిల్లాలో 9713 కేసుల్లో 28 మంది జైలుకెళ్లారు. 2024లో సంగారెడ్డి జిల్లాలో 8676 కేసులవ్వగా 65 మంది జైలుకెళ్లారు. మెదక్ జిల్లాలో 6563 కేసుల్లో 11 మంది జైలుకెళ్లారు. సిద్దిపేట జిల్లాలో 12681 కేసులవ్వగా 45 మంది జైలుకెళ్లారు. రాజీవ్ రహదారిపై స్పీడ్ లేజర్‌గన్ ద్వారా 43594 కేసులు నమోదు చేసిన పోలీసులు రూ.4.50 కోట్ల జరిమానాలు విధించారు.

మహిళలపై పెరిగిన నేరాలు

మూడు జిల్లాల్లోనూ మహిళలపై జరుగుతున్న నేరాలు పెరగడం విచారకరం. సంగారెడ్డి జిల్లాలో గతేదాది కంటే ఈ ఏడాదిలో 93 శాతం నేరాలు పెరిగాయి. గతేడాదిలో 100 అత్యాచార కేసులవ్వగా ఈ ఏడాదిలో 131 నమోదయ్యాయి. సిద్దిపేట జిల్లాల్లోనూ 75 కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు కిడ్నాప్‌లు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపుల కేసులు పెరిగాయి.

నిఘా కళ్లుకప్పి గంజాయి రవాణా

గంజాయి, ఇతర మారక ద్రవ్యాల రవాణాను అరికట్టడంలో పోలీస్ శాఖ విఫలమవుతుందన్న విమర్శలున్నాయి. పోలీసుల లెక్కలు సైతం అదే రుజువు చేస్తుంది. సంగారెడ్డి జిల్లాలో గతేదాదిలో 52 కిలోల గంజాయి పట్టుపడింది. 24 కేసులయ్యాయి. పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాల్లో నిత్యం రవాణా అవుతునే ఉందంటున్నారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోనూ అన్ని ప్రాంతాల్లో విక్రయాలు సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లోనే సమాచారం వస్తే తప్ప అదుపు చేస్తున్న పరిస్థితిలేదు.

లూటీలు...చోరీలు

సీసీ కెమెరాల నిఘా పెట్టినా దొంగతనాలు, లూటీలు, చోరీలు జరుగుతునే ఉన్నాయి. ఇళ్లల్లో ఏటీఎంల్లో దుకాణాల్లో బస్సుల్లో ఎక్కడ బడితే అక్కడ దొంగలు రెచ్చిపోయి చోరీలకు పాల్పడుతున్నారు. నగదు, బంగారమే కాకుండా వాహనాలు, సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ గూడ్స్‌తో పాటు ఇటీవల రైతులు పండించే ధాన్యం, పత్తిని సైతం ఎత్తుకెళ్తున్న సంఘటనలు వెలుగు చూశాయి. సైబర్‌నేరాలు సైతం పెరిగాయి. సిద్దిపేట జిల్లాలో 199 కేసులయ్యాయి. గతేడాదిలో సంగారెడ్డి జిల్లాలో గతేడాదిలో రూ.7 కోట్ల వరకు సొమ్ము లూటీ చేయబడితే రూ.1 వరకు రికవరీ చేశారు. ఈ ఏడాదిలో రూ.7.55 కోట్లు లూటీ చేయబడగా రూ.3.73 కోట్ల వరకు రికవరీ చేశారు. పేకాట, మట్కా, జూదం, మద్యం విక్రయాలు, బెల్ట్‌షాపుల నిర్వహణ, బైక్‌లు, కార్లు, ఆటోలు, కరెంట్ వైర్లు, మోటర్లు ఇలా అనేక రకాల నేరాలు జరిగాయి.

నేరాల అదుపు పటిష్ట చర్యలు: ఎస్పీ, సీపీ

ఉమ్మడి మెదక్ జిల్లాలో నేరాల్ని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని మూడు జిల్లాల పోలీస్ బాస్‌లు వెల్లడించారు. 2024లో నమోదైన క్రైం రిపోర్టుపై వార్షిక నివేదికల్ని ప్రకటిస్తూ నిర్వహించిన విలేకర్ల సమావేశాల్లో సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్, మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, సిద్దిపేట సీపీ అనురాధ పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల్ని వివరించారు. నేరాల్ని అరికట్టేందుకు ఉపయోగిస్తున్న సాంకేతికత, ప్రత్యేక నిఘా, సీసీ కెమెరాల ఏర్పాటు, అవగహన కార్యక్రమాల్ని వివరించారు.

పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలి

మల్టీ జోన్-II ఐజి సత్యనారాయణ

వార్షిక తనిఖీలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలిసు కార్యాలయం తనిఖీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని మల్టీజోన్-II ఐజి సత్య నారాయణ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజీకి ఎస్పీ చెన్నూరు రూపేష్ పుష్ప గుచ్చం అందించి స్వాగతించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి టర్న్ అవుట్, మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో రికార్డులను, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్‌లో ఇన్‌స్పెక్షన్ చేస్తూ ప్రతీ ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండి షన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. పోలీస్ సిబ్బంది 24×7 విధుల్లో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగం సిబ్బందిపై ఎంతగానో ఉంటుందన్నారు. అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి మానిటర్ చేస్తూ సిబ్బంది వెల్ఫేర్ చూడాలన్నారు. ఎస్‌బీ, డీసీఆర్‌బీ సెక్షన్లను తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతీ ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎస్‌హె చ్ఓలకు వివిధ క్రైమ్‌లలో సలహాలు సూచనలు అందించాల న్నారు. ఎస్‌బి, డీసీఆర్‌బీ అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయా ల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు. అదేవిధంగా జిల్లాలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ఎస్పి క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మీడియా తో మాట్లాడుతూ.. జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాల్లో, మాద కద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తుల్లో పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తు న్నారని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అవలంబిస్తున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ప్రజల వెల్ఫేర్ కొరకు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయ మన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈ బైక్స్‌ను ప్రారంభించ డం జరిగిందని, అదేవిధంగా ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్, కొన్ని యూటర్న్ ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా రహదారులైన రెండు నేషనల్ హైవేలు ఉన్నాయని, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎస్-ఎన్ఏబిను ఏర్పాటు చేసి సత్‌ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీ సుల పనితీరును అభినందించారు. డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల న్నారు. యువత మద్యం సేవించి, డ్రంకెన్ కండిషన్లో వాహ నాలు నడపడం, పార్టీలలో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధ మని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా 30,30 ఏ పోలీస్ యాక్ట్ అమ లులో ఉంటుందని, జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ





నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన మూడ్ విఠ్య నాయక్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన రాసారం సోఫాన్ క్రిస్టమస్ పండగ రోజు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా.. ఈ విషయం తెల్సుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవురావు పాటిల్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్, మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ ఉప సర్పంచ్ ప్రభు, సివిల్ కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్, బిక్య నాయక్ టీచర్, రాజా మాజీ సర్పంచ్ లచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను శిక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే.రాములుపై 50మంది మతోన్మాద దుండ గులు మూకదాడి చేసి కులం పేరుతో దూషించా రని.. దీన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) తీవ్రంగా ఖండిస్తున్న దని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధి స్తున్న సందర్భంలో.. అటుఇటూ తిరుగుతుండగా అనుకోకుండా అయ్యప్ప మాల వేసుకున్న 8వ తరగతి విద్యార్థి అరుణ్‌కు కాలు తాకింది. దాంతో ఆ విద్యార్థి.. కుటుంబ సభ్యలకు, అయ్యప్ప మాలధారులకు సమాచారం ఇచ్చాడు. ఈ క్రమంలో ఈనెల 23న అయ్యప్ప మాల వేసుకున్న కొందరు, సివిల్ డ్రెస్‌లో మరికొందరు మొత్తంగా 50 మంది పాఠశాలకు వచ్చి.. జైశ్రీరామ్ జై అయ్యప్ప అంటూ సదరు ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారన్నారు. ఉపాధ్యాయులు ఎంత నచ్చజెప్పిన వినకుండా విద్యార్థి కాళ్ల మొక్కించారన్నారు. ఇది మతోన్మా దులు, మనువాదులు చేసిన దుశ్చర్య అన్నారు. ఆచార్య దేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిం దన్నారు. కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకో వాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర సమాజం ఖండించాలన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి

సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణ



నవతెలంగాణ-చేగుంట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం గ్రామపంచాయతీ కార్మికులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటికీ ఐదు నెలలు కావస్తుంది జీతాలు లేవు రోజు గ్రామంలో పని చేస్తున్నారు. ఒకసారి ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా చేస్తే అక్రమంగా ప్రస్తుత ప్రభుత్వం అరెస్టులు చేశారని మండిపడ్డారు. సకాలంలో నెల నెల జీతాలు వేస్తేనే వారికి పూట గడుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్ ఎస్ఐ ఇవ్వాలని, కనీసం రూ,26, వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి భోజనం చేశారు. మండల అధ్యక్షుడు ఎల్లం, గ్రామపంచాయతీ కార్మికులు బాలేశు, రాజు, పాల్గొన్నారు.

దశరథ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట్ మండలం తిమ్మాపూర్ గ్రామం నికి చెందిన గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దశరథ్ కుటుంబం గాయాలతో సంగారెడ్డి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, నాయకులు అశోక్ పరామర్శించారు.

వికలాంగుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, దివ్యాంగుల సంఘాలు ప్రతినిధులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వికలాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సదరన్ సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వికలాంగుల సదరం సర్టిఫికెట్ , రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్ లో సిటిజన్స్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్ నిర్వహించాలన్నారు. వెయిటింగ్ ఇబ్బందులను తొలగించే చర్యలు చేపట్టాల న్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ అధికారులు సమన్వ యంతో వికలాంగులకు ఇబ్బందులు దళిత కుండా అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. శనివారం, సోమవ ారం ప్రజావాణికి వచ్చే దివ్యాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పా టు చేయాలి, బ్యాటరీ ఆటో ట్రాలీని కూడా ఏర్పాటు చేయా లని సంక్షేమ శాఖ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్, డీడబ్ల్యుఓ, లలిత కుమారి, పీడీ డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరిటెంట్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్, జుబేదా,ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, నర్సింలు, సునీల్, మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ అన్నారు. సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయరాజు హాజరై మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి కార్మిక, రైతు, పేద ప్రజల వ్యతిరేక విధానాలను చేపడుతున్నదని దుయ్యబట్టారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై సమరశీల ఉద్యమాలకు, పోరా టాలకు సన్నద్ధం కావాలన్నారు. అందుకోసం మహాసభల్లో సుదీర్ఘ చర్చ నిర్వహిస్తా మన్నారు. బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలను విడనాడాల న్నారు. ప్రభుత్వ సం స్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే పద్ధ తిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడం కోసం మోడీ ఇచ్చిన హామీని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని కోరా రు. రాష్ట్రాల హక్కులను కాలరాయడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని.. మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాల న్నారు. రాష్ట్రంలో గత మూడేండ్ల కాలంలో నిర్వహించిన పోరాటాలను కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవ డం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నర్సింలు, సంగారెడ్డి కార్యదర్శి ఎం.యాదగిరి మండల కమిటీ సభ్యులు బాలరాజ్, శ్రీనివాస్, శోభా, సువర్ణ నాయ కులు నర్సింలు హనుమంతు, సురేష్ ,నాగభూషణం, మహే ష్, యాదయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షం వైపే నవతెలంగాణ

-సమాజంలో పత్రికలది కీలక పాత్ర

-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

-2025 నూతన నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిద్దిపేట

నిరంతరం ప్రజల పక్షం వైపు ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించే దిశగా నవతెలంగాణ దినపత్రిక కృషి చేస్తుందని, ప్రభుత్వానికి మార్గ నిర్దేశకంగా నిలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల గొంతుకై నవతెలంగాణ వార్తల రూపంలో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ కథనాల రూపంలో సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ, వాస్తవాలను ప్రజలకు ప్రభుత్వానికి తెలియజేస్తూ నవతెలంగాణ జర్నలిస్టులు, సిబ్బంది గొప్ప సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారన్నారు. పత్రికకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు పాల సాయిరాం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగాచారి, నవతెలంగాణ సిద్దిపేట రిపోర్టర్ శ్రీనివాస్, సిద్దిపేటరూరల్ రిపోర్టర్ రాజు, జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 29 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళ

నవతెలంగాణ- సదాశివపేట



సదాశివపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ బంగ్లా భారతి తెలిపారు. ఈ ఉద్యోగమేళాలో సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఎస్ఎస్‌సి, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బి.టెక్ మొదలైన విద్యార్హత గలవారు పాల్గొనవచ్చు అన్నారు. పాల్గొనే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆరు సెట్లు రెజ్యూమ్ తీసుకురావాలన్నారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9154084725, 9154938596లను సంప్రదించాలన్నారు.

11వ వార్డులో కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేటలోని 11వ వార్డులో కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్‌రావు ఆధ్వర్యంలో కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మొదటగా విగ్నేశ్వర పూజా కార్యక్రమాలు పుణ్యాహ వాచనం, దేవత ఆవాహన లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా కాశమ్మ విగ్రహ ప్రతిష్టాపనను కౌన్సిలర్ రాజేశ్వరి మాణిక్ రావు దంపతుల చేతుల మీదుగా ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, కొవ్వూరి సంగమేశ్వర్, జగన్ , శ్రీనివాస్ , శ్రీశైలం, చిదానందం, విజయ్ కుమార్, ఆకుల పాండు, మనోహర్, ఆకులకృష్ణ, మురళి, శ్రీ మాణిక్ ప్రభు మందిర భక్త బృందం పట్టణ నాయకులు మరియు భారీగా భక్తులు పాల్గొన్నారు.



దేశం ఒక మహనీయుడిని కోల్పోయింది

నవతెలంగాణ-రాయికోడ్

దేశం ఒక మహనీయుని కోల్పోయిందని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గొల్ల అంజయ్య అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అకాల మరణానికి చింతిస్తూ మండల కేంద్ర మైన రాయికోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయన చిత్రపటానికి నివాళ్ల ర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ... ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన మన్మోహన్‌సింగ్ దేశంలో అత్యున్నత పదవి అయిన ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారన్నారు. ఆయన మరణం భారతదేశానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ వినయ్, తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, నాయకులు సతీష్ కులకర్ణి, వెంకటేశం, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సింగూర్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రధాన ఉపాధ్యాయులు జి.ఆగమయ్య తెలిపారు. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం బోధించుటకు ఫ్యాకల్టీ కావాలన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు తగిన సర్టిఫికెట్లతో సింగూర్ పాఠశాలలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9704550246 సంప్రదించాలన్నారు.

జేఎన్టీయూ కళాశాలలో అవుట్సోర్సింగ్ ఉద్యోగి మృతి



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని జేఎన్టీయూ కళాశాల జూనియర్ అసిస్టెంట్ లక్ధారం పాపయ్య వయస్సు(43) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. ఆయన గత పదేండ్లుగా సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.

అందోల్ పెద్దచెరువులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని మాసానిపల్లి శివారు ప్రాంతంలో గల అందోల్ పెద్ద చెరువులో శనివారం సాయంత్రం గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్టు జోగిపేట ఎస్ఐ పాండు తెలిపారు. చెరువులో మృతదేహం పైకి తేలిన విషయాన్ని స్థానికులు తెలపడంతో మత్స్యకారుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వద్ద లభించిన గుర్తింపు కార్డు ఆధారంగా సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన శాంకరీ శ్రీకాంత్‌రెడ్డి (29)గా గుర్తించినట్టు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో ఉంచారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల డివిజన్ అధ్యక్షులుగా బి.ఈశ్వర్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సెర్వీసెస్ అసోసియేషన్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు ఉత్తర్వులతో నారాయణఖేడ్ డివిజన్ ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పి.పండరినాథ్ నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా బి. ఈశ్వర్, జనరల్ సెక్రటరీగా జె.రాజు పటేల్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్.ఎ. అబ్దుల్ మొగ్ని, ట్రెజరర్‌గా మాధవరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా తాజుద్దీన్, హన్మంత్ రెడ్డి, సిహెచ్. రామలక్ష్మితోపాటు పలువురు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, కిరణ్ కుమార్, నాయబ్ తహశీల్దార్ దశరథ్, బాలరాజ్, కార్తీక్ నాయబ్ తహశీల్దార్, రవి, నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్‌లో చకచకా అభివృద్ధి పనులు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపాల్టీలో అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పట్టణంలో పలు వార్డుల్లో సీసీడ్రైన్లు, సీసీరోడ్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జహీరాబాద్

మతిస్థితిమితం లేని ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటికి వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో జరిగింది. చిరాక్‌పల్లి ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వద్దోల్ల రమేశ్‌కు మతిస్థిమితం సరిగా లేదు. కాగా ఈనెల 13న ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన అతడు.. తిరిగి రాలేదు. దాంతో రమేశ్ తండ్రి చిరాక్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా అతడు ఛామన చాయా రంగు కలిగి.. ప్యాంటు, షర్టు ధరించాడని.. ఎవరికైనా ఆచూకీ లభిస్తే చిరాకుపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జహీరాబాద్



మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడిన ఓ వ్యక్తి.. క్షణికావేశంలో నారింజ డ్యాంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జహీరాబాద్ పట్టణంలో శుక్రవారం జరిగింది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని విక్టర్ టైలర్ వద్ద టైలర్ పనులు చేస్తున్న శివ కుమార్(45).. శుక్రవారం రోజున మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. అదే కోపంలో తన వాహనంపై నారింజ డ్యాం వద్దకు వెళ్లాడు. వాహనాన్ని కట్టపై నిలిపి డ్యాంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా శనివారం రోజున శివకుమార్ మృతదేహం డ్యాంలో పైకి తేలడంతో డ్యాం పరిశీలకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాహనం నంబర్ ఆధారంగా గుర్తించిన పోలీసులు.. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతదేహాన్ని జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

'కేతకి' పాలకమండలి కొలిక్కివచ్చేనా?



- రోజురోజుకు పెరుగుతున్న ఆశావాహుల సంఖ్య
- ఆలయంలో వేధిస్తున్న సిబ్బంది కొరత
- కలగానే మాస్టర్ ప్లాన్!

నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలోనే అతి పురాతన శైవక్షేత్రాల్లో ఒకటైన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం.. ప్రస్తుతం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెంది జిల్లాలో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. ఈ ఆలయానికి ప్రతీ ఏటా రూ.4 కోట్ల వరకు ఆదాయం లభిస్తోంది. అయితే గత 14 నెలల నుంచి ఆలయానికి పాలకమండలి లేక ఆలయాభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదని భక్తుల అభిప్రాయం.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా కాకుండా పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు ఈ ఆలయాన్ని ఎక్కువగా సందర్శిస్తారు. అంతేకాకుండా ప్రతీ అమావాస్య, సోమవారం, కార్తీక మాసం, శ్రావణమాసంతోపాటు ఇతర సెలవు దినాల్లో ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. గతనెల నూతన పాలక మండలికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 20 రోజుల వరకు దరఖాస్తుల అవకాశం ఉంటుంది. గడువు తేదీ ముగిసి నేటికి దాదాపు 20 రోజులు గడుస్తున్నప్పటికీ పాలక మండలి నియమించకపోవడం పట్ల భక్తులకు కొన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో చైర్మెన్ పదవికి ఆశావాహులు ఎక్కువయ్యారని తెలుస్తోంది.

పాలకమండలి జాప్యం వెనుక మతలబేమిటి?

గతేడాది అక్టోబర్ నెలలో పాలకమండలి గడువు ముగిసింది. అప్పటినుంచి ఈ ఆలయానికి ప్రభుత్వం పాలక మండలిని నియమించలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని కొన్ని ఆలయాలతో పాటు ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి నూతన పాలకమండలి ధర్మకర్తల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆశావాహుల సైతం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ఎక్కువైనట్టు తెలుస్తోంది. దీంతో ఆశావాహులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చంద్రశేఖర్‌లను కలుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. కానీ స్థానికంగా ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడి పేరును చైర్మెన్ పదవికి పరిశీలనకు పంపినట్టు విశ్వసనీయ సమాచారం. నూతన సంవత్స రం మొదటి వారంలో ప్రమాణ స్వీకారాన్ని సైతం నిర్వహించేం దుకు సన్నాహాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

కలగానే మాస్టర్ ప్లాన్?

గత ఉమ్మడి రాష్ట్రంలో పాలకమండలి ధర్మకర్త పదవి కాలం రెండేండ్లు ఉన్నప్పటికీ, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని ఒక సంవత్సరానికి కుదించారు. అంతేకాకుండా గత పదేండ్ల కాలంలో ఐదేండ్ల పాటు కేతకి ఆలయానికి పాలకమండలి ధర్మకర్తలు లేకుం డానే నిర్వహణ కొనసాగించారు. ఆలయానికి ఇంతకాలం ఇంచార్జి కార్యనిర్వహణ అధికారితో నెట్టుకు వచ్చారు. ఆలయంలో కార్యాలయ సిబ్బంది పోస్టులైన జూనియర్, సీనియర్ అసిస్టెంట్లను నియమించకపోవడంతో సరైన నిర్వహణ లేకుండా పోతుంది. ఆలయానికి ప్రత్యేక ఈవోను నియమించి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా గత ప్రభుత్వం తీసుకువచ్చిన మాస్ట ర్‌ప్లా న్‌కు సరైన నిధులను ప్రభుత్వం నుండి రాబట్టి ఆలయానికి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు.



వికలాంగుల సంక్షేమానికి కృషి

- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- వికలాంగుల వాయిస్ మాస పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి



వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో వికలాంగుల వాయిస్ మాస పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వికలాంగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. సదరం క్యాంపులో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధి హామీలో 150రోజులు పని కల్పిస్తామన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్స్ అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా మాస పత్రిక తేవడం అభినందనీ యమన్నారు. ఈ పత్రిక వికలాంగుల్లో చైతన్యం తేవడానికి దోహదపడాలన్నారు. అనంతరం ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య మాట్లాడుతూ.. వికలాంగుల చట్టాలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని కోరారు. సంక్షేమ పథకాల్లో 5శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. వైకల్య శాతంతో సంబంధం లేకుండా వైకల్య తీవ్రతను బట్టి బ్యాటరీ వీల్ చైర్స్ పంపిణీ చేయాలన్నారు. ప్రయివేట్ పరిశ్రమాల్లో అర్హత కలిగిన వికలాంగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రతీ వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మనోజ్, డీడబ్ల్యూఓ లలిత కుమారి, డీఆర్‌డీఓ పీడీ జ్యోతి, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అనిల్, ఎన్‌పిఆర్‌డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బస్వారాజు, కార్యదర్శి నర్సిములు, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, కోశాధికారి ఇస్మాయిల్, సైనల్ కార్డు ఇంజుర్డ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షఫీ, టీవీవీ జిల్లా అధ్యక్షులు నర్సిములు, జుబేధ, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎస్సీ, ఎస్టీల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసగృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ, ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతినెలా ఆయా మండలాల్లోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల్లో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు. హాస్టల్ వార్డెన్‌ల కొరత రాకుండా, నియామకాల్లో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీడీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్ అండ్ బి, స్థానిక సంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమన్నారు. ప్రమా దాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నేషనల్ హైవే 16 ఎక్స్టెన్షన్ పనులు జరుగుతుండటంతో, ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాల న్నారు. రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ఈ సమస్యకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో రుంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు వంటి రహదారి భద్రతా సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంతోపాటు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, వ్యాపా రులు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రమాద సమయంలో స్పందనలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఆసుపత్రికి ఎలా చేర్చాలి వంటి అంశాలపై డిఎం అండ్ హెచ్ ఓ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదా రులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి, ఈఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద మండలంలో చేసిన ఉపాధి హామీ పనులపైన మూడో విడత సామజిక తనిఖీ సమావేశాన్ని ఏపీడీ బాలరాజు ఆధ్వర్యంలో నాగలిగిద్ద మండల పరిషత్ కార్యాలయం ప్రజావేదిక లోశనివారం నిర్వహించారు. పంచాయతీల వారీగా గ్రామాల్లో చేసిన పనులు, కూలీల హాజరు తదితర విషయాలు ఆయా గ్రామాల్లో తనిఖీ చేసిన అధికారులు సభలో తెలియజేశారు. అక్రమాలు జరుగకుండా ప్రతీయేడు ఈ తనిఖీ నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ మహేష్‌రావు, క్లస్టర్ ఎపీడీ రాజు, ఏపీవో మురళి, ఉపాధి కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-జహీరాబాద్



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపా ధ్యక్షులు బబ్లు నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి చౌహాన్, కార్యదర్శిలు శివసాయి, జహీరాబాద్ అసెంబ్లీ ఉపా ధ్యక్షులు, మధు. చందు సబ్నే, ధర్మ నాయక్, ప్రధాన కార్యదర్శి మోయిన్. జహీరాబాద్, మొగుడంపల్లి, మండల అధ్యక్షు లు సునీల్‌కుమార్, సుభాష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని పోమ్యానాయక్‌తాండాకు చెందిన మోతిబాయ్‌కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతున్నదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గణపతి నాయక్, నాయకుల లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ ,రేఖ నాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేడు పట్టణంలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు పట్టణ ఏఈ జగదీశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచి విలువడే 11 కె.వి టౌన్ ఫీడర్ మెయింటెనెన్స్, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, చెట్లు కొట్టి వేయటం వంటి మరమ్మతులు ఉన్నం దున పట్టణంలోని జేపీ కాలనీ రోడ్ నం.1, 2, 3, 4, 5, నాగులగడ్డ, ఎమ్‌జి రోడ్, ముదిరాజ్ బస్తీ, జిహెచ్‌ఎమ్‌సి కార్యాలయ పరిధి, శ్రీ సాయిరామ్ నగర్ కాలనీ, చైతన్య నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, వేంకటేశ్వర థియేటర్ రోడ్, ఇండస్ట్రియల్ తదితర కాలనీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచివచ్చే 11కేవీ పట్ట ణ ఫీడర్ (03 గంటలు) విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు గమనించి ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే మండలంలోని పాశంమైలారం 132/33 కె.వి సబ్‌స్టేషన్ నుంచివచ్చే 33కేవీ మంజీరా ఫీడర్‌లో మెయింటెనెన్స్ కోసము, మరియు చెట్లు కట్టింగ్స్ ఉన్నందున 11కేవీ పరిధిలో గల మై హెూమ్ ఫీడర్, 11కేవీ ఐనస్ ఎక్స్ఛేంజ్ ఫీడర్,11కేవీ పాటి ఏజీఎల్ ఫీడర్,,11కేవీ షాలిమార్ ఫీడర్, పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు(3 గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-సదాశివపేట



మండల పరిధిలోని వెంకటా పూర్ గ్రామంలో శనివారం పశు గణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పశు సంపద, పాల ఉత్పత్తి పెరగడానికి రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాడి పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాలమిత్ర ద్వారా ఎదసూ దులు వేయించుకోవాలన్నారు. వాటి వల్ల 99శాతం ఆడ దూడలు మాత్రమే పుడతా యన్నారు. పాడి పశువులు ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. గోపాల మిత్రుల సేవలు రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ అర్జునయ్య, సిబ్బంది మౌనిక, గోపాలమిత్ర కృష్ణ, ఎం రమేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

జనవరి 8 నుంచి ఆర్పీఎల్ క్రికెట్ టోర్నీ

నవతెలంగాణ-రామాయంపేట



జనవరి 8 2025 నుంచి బాలు జొన్నల రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం అవుతున్నట్లు నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమా మహేష్ లు తెలిపారు. గురువారం స్థానిక కళాశాల మైదానంలో రామాయంపేట ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను, టోర్నీ స్పాన్సర్ బాలు జొన్నల విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 8న ప్రారంభం కానున్న టోర్నీ జనవరి 19న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుందన్నారు. 12 రోజులపాటు, 32 మ్యాచులు జరుగుతాయని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. లైవ్ టెలికాస్ట్‌తో పాటు, ఐపీఎల్ తరహాలో అన్ని హంగులతో టోర్నీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నీ స్పాన్సర్ జొన్నల బాలు, ఆర్ఆర్ క్రికెట్ టీం ఓనర్ రాంకీ, నవతేజ, నాంపల్లి, వికాస్‌తో పాటు పలువురు ఉన్నారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 29 డిసెంబర్ 2024 | www.navatelangana.com

బాధితునికి ఫోన్ అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-మెదక్



ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి వెతికి ఫోను సేకరించి అప్పగించిన పోలీసులను మెదక్ జిల్లా మదనపు ఎస్పీ మహేందర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్‌లో వ్యవసాయ మార్కెట్లో పట్టణానికి చెందిన అక్బర్ ఆలీ గత కొన్ని రోజుల క్రితం తన సెల్‌ఫోను పోగొట్టుకున్నాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు రంగంలోకి దిగారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ను రికవరీ చేసి, బాధితునికి తిరిగి అప్పటించారు. ఈ సందర్భంగా ఫోన్ రికవరీ చేసిన పోలీసులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా సెల్ ఫోన్ రికవరీకి కృషి చేసిన ఎండి లాయక్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు సూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మృతి పట్ల పలువురి సంతాపం





నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన పాతూరు నర్సాగౌడ్ (48) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య అనిత ఇద్దరు కుమారులు నితిన్, రోహిత్‌లు ఉన్నారు. రామాయంపేట ప్రజాశక్తి రిపోర్టర్గా, మెదక్‌లో ఆంధ్రప్రభ రిపోర్టర్గా, సాక్షిలో సబ్ ఎడిటర్‌గా, ఆంధ్రజ్యోతి నిజామాబాద్‌లో సబ్ ఎడిటర్‌గా పనిచేశారు. ఆయన పత్రికా రంగంలో అనేక సేవలను అందించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణిలు అన్నారు. పార్థివ దేహానికి పుష్పగుచ్చాలని వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నర్సాగౌడ్ నిరాడంబర జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. చనిపోయిన పాత్రికేయులు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పాతూరు నరసాగౌడ్ అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న లీలా గ్రూపు చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ,శర్మ ,సత్యనారాయణ, యాదగిరి, రమావత్ రాజు, లింగం గౌడ్ , వెంకట స్వామి గౌడ్, మలావత్ బాబు, లాలా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మంజీరాలో గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి శివారులోని ఏడుపాయల మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం శనివారం లభించింది. కొల్చారం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుంచి ఏడుపాయలకు వెళ్లేదారిలో మొదటి బ్రిడ్జి సమీపంలో సుమారు 44 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి శవం మంజీరా నది నీటి మడుగులో లభించింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎరుపు రంగు బనీన్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు ఏఎస్ఐ తెలిపారు. పోతంశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తార సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన చేత్రి శ్రీశైలం అప్పుల బాధతో గత కొద్ది రోజుల క్రితం చనిపోయారు. ఈ విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, తిరుమల స్వామి గుడి చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, రమావత్ రాజు, మాలావత్ బాబు, డైరెక్టర్ బాజా రమేష్, కాంగ్రెస్ నాయకులు అక్కపల్లి అబ్బా రెడ్డి, నంద్యాల యాదవ రెడ్డి, బాజా నాగరాజు ,గడ్డమీది మల్లేష్ ,రాములు, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

6వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణం

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు శుభం హెూటల్ ముందు గల శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీ స్థానంలో నూతన డ్రైనేజీ నిర్మాణానికి పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఈ పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న పాత డ్రైనేజీ చిన్నగా ఉండి మురుగు, వర్షపు నీరు వెళ్లకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందున, ప్రజల సౌకర్యార్థం నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టనున్నారు. అందుకుగాను పాత డ్రైనేజీని జెసిబి సహాయంతో పూర్తిగా తొలగించారు. డ్రైనేజీలతో భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా ఆధునిక తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు,మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ మిల్లర్ బోల్తా 17 మంది కూలీలకు గాయాలు

క్షతగాత్రులను హాస్పిటల్‌కి తరలింపు

నవతెలంగాణ-వెల్దుర్తి



స్లాబ్ వేయడానికి ట్రాక్టర్ మిల్లర్ బయలు దేరుతున్న క్రమంలో ట్రాక్టర్ ఎక్సెల్ విరిగి ట్రాక్టర్ బోల్తా పడి 17 మందికి తీవ్ర గాయాలైన సంఘటన మాసాయిపేట మండలం అచ్చంపేట గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ మండలం అంతగిరి పల్లె గ్రామం నుండి 17 మంది కూలీలు చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేయడానికి మిల్లర్ ట్రాక్టర్‌పై వెళుతున్న క్రమంలో మాసాయిపేట గ్రామ శివారులోనికి వెళ్లగానే ట్రాక్టర్ మిల్లర్ ఎక్సెల్ బంపర్ విరిగి రోడ్ సైడ్ బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పది మందికి తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సహకారంతో సమాచారం 108 సిబ్బంది చేర వేశారు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



- 5 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- రెండవ పీఆర్ సి అమలు చేయాలి
- సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె వెలుతాం
- మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్‌కు వినతి

నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీ పర్పస్ పని విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె నర్సమ్మ డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి జాయింట్ కలెక్టర్ నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ 5 నెలల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సమస్యలు పరిష్కారం చేయాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. జీవో నం.51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ



ఉద్యోగం ఇస్తూ రూ. 10 లక్షల బీమా, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి అసీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం రెండవ పీఆర్ సి అమలు చేయాలని కోరారు. పెండింగ్ జీతాలు చెల్లించకుంటే, సమస్యలు పరిష్కరించక పోతే భవిష్యత్తులో సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బాలమణి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మహేందర్, స్వామి, శంకర్, ఇందిరా, లక్ష్మన్న రాజు, వసంత, నరేష్, శోభ, తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి ట్రస్ట్ సేవలు పొందుతున్న వహిదాబాను

నవ తెలంగాణ-తూప్రాన్



మైనంపల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు అందుకుంటున్న వహీదాభానును మైనంపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శనివారం కలిశారు. మైనంపల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందుకుంటున్న తూప్రాన్ నివాసితురాలు వహీదాభాను కొడుకు ఎండి.ఫారూఖ్ పుట్టుక నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఫారుక్‌కి అనేక సార్లు హాస్పిటల్ ట్రీట్మెంట్‌కి వైద్య ఖర్చులకు ఆర్థికపరమైన సేవలు పొందారు. మైనంపల్లి చారిటబుల్ ట్రస్ట్ నుంచి చాలా సార్లు సేవలు పొందామని, తూప్రాన్‌లో మైనంపల్లి హన్మంతరావును ఆకస్మాత్తుగా చూసి వహీదాబాను కంటనీరు పెట్టింది. మైనంపల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలను మేము ఎప్పుడూ గుర్తుంచుకుంటామని వాయిదాభాను పేర్కొన్నది. ట్రస్టు సేవలతో పేద ప్రజలకు వరంగా మారిందని, మైనంపల్లి హనుమంతరావు పేద ప్రజల, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, నిరంతరం ప్రజలకు సేవలు అందించే ఆపద్బాంధవుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ రఘుపతి, సమీర్, శశిభూషణ్ రెడ్డి, నరసింహారెడ్డి వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

యువజన క్రీడల అధికారి ఆర్.నాగరాజు

నవతెలంగాణ-మెదక్ : తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు యువజన క్రీడల నిర్వహణ అధికారి ఆర్ నాగరాజు తెలిపారు. పండగ వాతావరణంలో జిల్లాలో రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలయ్యా యన్నారు. రాష్ట్ర మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినంగా క్రీడాభిమానులు మౌనం పాటించారు. జిల్లాలో అంగరంగ వైభవంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మొదలు చేశామన్నారు. శనివారం మెదక్ పట్టణంలో మహిళలకు అవుట్ డోక్ స్టేడియంలో పురుషులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదా నంలో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలయ్యాయని నాగ రాజు పేర్కొన్నారు. జిల్లాలో క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు. ఇప్పటివరకు మొత్తం 21 జిల్లాలు క్రీడా పోటీలకు రిపోర్టు చేశాయని. 336 మంది పురుషులు, 320మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారని చెప్పారు. వీరితోపాటు 82 మంది వివిధ జిల్లాల జట్టు మేనేజర్లు, కోచ్‌లు 25 మంది టెక్నికల్ అఫీషియల్స్ 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా యువజన క్రీడా శాఖ సిబ్బంది మొత్తం 843 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటిల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, ఎస్సీ ఏజిటి పరిశీలకుడు భరత్ కుమార్, ఏసు జి ఎఫ్ కార్యదర్శి రమేష్, పీడీలు దాసరి మధు, దేవేందర్ రెడ్డి, అశోక్, ప్రతాప్ సింగ్, రాజేందర్, చంద్ర మోహన్, వినోద్, లతీపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన వారి వివరాలు వెల్లడించారు.

సీఎంఆర్ బియ్యం డెలివరిలో వేగం పెంచాలి

అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-మెదక్



సీఎంఆర్ బియ్యం డెలివరిలో రైస్ మిల్లర్లు వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిఎంఆర్ బియ్యం డెలివేరి పురోగతిపై జిల్లాలోని రైస్ మిల్లర్స్‌తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100% పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 2023-24 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉందన్నారు. శనివారం నాటికి "99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58% టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42% టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం 25-జనవరి, 2025 నాటికి 100% టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అవసర పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ మరియు జిల్లా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీఆర్టీయు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మెదక్



గత 19 రోజులుగా న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పి ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ సంఘీభావం తెలిపింది. వారికి మౌలిక అవసరాల నిమిత్తం శనివారం రూ.18 వేల ఆర్థిక సహకారం అందించింది. ఈ సందర్భంగా మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ మాట్లాడుతూ న్యాయమైన వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలీ చాలని వేతనంతో ఇన్నాళ్లు పని చేశారని, పెరిగిన నిత్యావసర ధరలు దృష్టిలో ఉంచుకొని వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో నుంచి మహిళా ఉపాధ్యాయినిలకు కేజీబీవిలో నియామక ఉత్తర్వులు వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు వెంకటరామిరెడ్డి, కృష్ణమూర్తి, అంజనా చారి, భవాని ప్రసాద్, నర్సింలు, మహేష్ కుమార్, సతీష్ గౌడ్, నింగప్ప, వెంకటరమణ, జనార్దన్, విక్రాంత్, తాళ్ల శ్రీనివాస్, దేవయ్య, రాఘవేందర్, సిద్దేశ్వర్, పవన్ కుమార్, సిద్దిరా ములు, స్వామి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు , సంతోష్ కుమార్, అన పోతారెడ్డి, సంపత్ కుమారి ,శ్యామల, సుబ్బమ్మ , మధుసూదన్, పిఆర్టియు పాపన్నపేట మండల బాధ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక నడుమ చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి, బద్రీనాథ్, పి.ఆర్ ఈ ఈ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకుగాను 2021-22, 2022-23 సంవత్సరానికి రూ.5.60 కోట్ల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు. 55 పనులు పూర్తి చేశామని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నాయన్నారు. పెండింగ్ పనులలో వేగం పెంచాలని, వివిధ దశలలో, పురోగతిలో ఉన్న పనులను వచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. లక్ష్యాలకనుగుణంగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద రూ.62 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరాలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

చాకరిమెట్లలో భక్తుల ప్రత్యేక పూజలు

స్వామివారిని దర్శించుకున్న అదనపు కలెక్టర్ నగేష్.

నవతెలంగాణ-శివ్వంపేట :



ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టి ముక్కుల శివారులో పచ్చటి అటవీ అందాల నడుమ వెలసిన చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు నవగ్రహ పూజ, చందనోత్సవంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించి, స్వామివారికి మొక్కులు సమర్పించారు. సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగినది. అనంతరం చెట్లకింద వంట వార్పు చేసుకుని భోజనాలు చేసి కుటుంబసభ్యులతో కలిసి సందడి చేశారు.

స్వామివారిని దర్శించుకున్న అదనపు కలెక్టర్

శని త్రయోదశి సందర్భంగా శనివారం చాకరిమెట్ల దేవాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ తన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. మృత్యుంజయ హెూమం, స్వామివారికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు. సీతారామచంద్రస్వామిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదనపు కలెక్టర్ నగేష్‌కు ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

పిల్లుట్లలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం శనివారం అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామపంచాయతీ ఇంచార్జి కార్యదర్శి నగేష్, శబాష్ పల్లి కార్యదర్శి వీణ, సికింద్లాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజు నేతృత్వంలో మూడు బృందాలుగా అధికారులు ఇంటికి వెళ్లి లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ నెలలో ప్రభుత్వం గ్రామ, గ్రామాన నిర్వహించిన ప్రజాపాలన సమావేశంలో పిల్లుట్లలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 460 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ప్రస్తుతం క్షేత్రస్థాయిలోకి వెళ్లి అధికారులు 284 దరఖాస్తులను పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి వివరాలతో పాటు కుటుంబసభ్యులు వివరాలు, ప్రస్తుత ఇంటి వద్ద, ఖాళీ స్థలం ఉంటే అక్కడ దరఖాస్తు దారులతో ఫోటో తీసి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. మరో రెండు రోజులలో గ్రామంలోని మొత్తం దరఖాస్తులన్నీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేస్తామని ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి నగేష్ తెలిపారు.

ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

ఓటర్ స్లిప్‌లను అందజేసిన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నిజాంపేట



జిల్లా ఫోటోగ్రాఫర్ల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శనివారం కమిటీ సభ్యులు మండల కేంద్రంలో ఓటర్ స్లిప్పులను ఫోటోగ్రాఫర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రోజుకు ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్న సందర్భంలో ఫోటోగ్రాఫర్లు ఉపాధి కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఫోటోగ్రాఫర్లకు ఉపాధి చూపాలని బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరి చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. సామాన్యుల దగ్గర కూడా ఐఫోన్లు సెల్ ఫోన్లు వచ్చి ఫోటోగ్రాఫర్ల పొట్ట కొడుతున్నాయన్నారు. చిన్న చిన్న కార్యక్రమాలు కూడా సెల్ ఫోన్లతోనే ఫోటోలు దిగుతున్నారని వాటి ఉపాధి కోల్పోతున్నామన్నారు. కెమెరాలు కొనాలంటే లక్షల్లో ఖర్చు అవుతున్నందున రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. నిరుద్యోగ భృతి లాంటిది పింఛను ఇచ్చే విధంగా ప్రభుత్వము తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మాట స్వామి, నాగరాజు, గేరిగంటి స్వామి, శశివర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ దినోత్సవం



నవతెలంగాణ-శివ్వంపేట:

మండలంలోని కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో శనివారం ఈసీసీ డే (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే) నిర్వహించారు. అంగన్వాడీ పిల్లల అభివృద్ధి గురించి ఎలా ఉందో తెలిపారు. ఏప్రిల్, డిసెంబర్, జూలై నెలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అభివృద్ధి పరిశీలన పత్రాలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ అభివృద్ధి పరిశీలన ద్వారా ప్రతి అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు నిరంతర పరిశీలన చేయబడుతారని సూపర్‌వైజర్ సంతోష తెలిపారు. పిల్లలు తమ సామర్థ్యాలను ఏ విధంగా పెంపొందించగలుగుతారనేది తెలియపరిచారు. పిల్లలు ఆట పాటల ద్వారా విద్యను నేర్చుకుంటారన్నారు. పిల్లల శారీరక మానసిక మేధో వికాసం భాష అభివృద్ధి సామర్థ్యాన్ని వెలికి తీయడం కోసమే ఈ కార్యక్రమమన్నారు. శివంపేటలోని ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఆలయాలకు బియ్యం వితరణ

నవతెలంగాణ-శివ్వంపేట



మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన దివంగత వజ్జ శంకరయ్య మనమడు వజ్జ అక్షిత్ పుట్టినరోజు సందర్భంగా శనివారం అత్యంత శక్తిపీఠా లలో ఒకటైన శివ్వంపేట శ్రీ బగలాముఖీ శక్తిపీఠానికి ఒక క్వింటాలు బియ్యం అందజేశారు. అదేవిధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చిన్న గొట్టి ముక్కుల చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల అన్నదానం కోసం క్వింటాలు బియ్యం అందజేశారు. చిన్నతనంలోనే తన పుట్టినరోజు సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తుల అన్నదానం కోసం బియ్యం వితరణ చేసిన వజ్జ అక్షిత్‌ను పలువురు నాయకులు, అభినందించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో అక్షిత్ నిండు నూరేళ్లు ఆనందోత్సవాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం తండాలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. డిఈఓగా విశ్వనాథ్, ఎంఈఓగా సుశాంత్, ప్రధానోపాధ్యాయురాలుగా అశ్విని, వారి పాత్రలను చక్కగా ప్రదర్శించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పొడల నవీన్ కుమార్ (17) రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి బాధితుని తండ్రి పవుడాల మల్లేశంకు అందజేశారు. ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కపల్లి రామ్ రెడ్డి, బాజ రమేష్, అబ్బా రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, నంద్యాల ముత్యంరెడ్డి, చంద్రకళ, ఆకుల రాజు, బాజా గౌరయ్య అక్కపల్లి వెంకట్రెడ్డి, ల్యాతోల్ల మల్లేశం, బాజ నాగరాజు, గుట్టయ్య అక్కపల్లి, రావుల రామస్వామి, బాపురెడ్డి, కటికే మల్లేశం, కాకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పనులను త్వరగా పూర్తి చేయండి

-మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న బస్టాండును త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మెన్ నేటి గజ్వేల్ పట్టణంలో ఉన్న బస్టాండును త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న బస్టాండ్ పనులను ఆయన కౌన్సిలర్ గోపాల్ రెడ్డితో కలిసి పరిశీలన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండు పూర్తి కాకపోవడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. బస్టాండ్లో ప్రయాణిక కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూర్చాలని ఆయన కాంట్రాక్టర్ను సూచించారు. బస్టాండ్ పనులు పూర్తిగా కాకపోవడం వల్ల రోడ్డుపైనే బస్సులను ఇవ్వడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని గుర్తు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి రోజుకు వేలాది సంఖ్యలో ప్రయాణికులు గజ్వేల్ బస్టాండ్ కు వస్తున్నారని దీంతో రోడ్డుపైనే నిలుస్తున్నారని కాంట్రాక్టర్ను వివరించారు. పనులు పూర్తి చేసి ప్రజలకు సహకరించవలసిన అవసరం ఉందన్నారు.

అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టిన గజ్వేల్ ఏసీపీ



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని మొద్దాపూర్ గ్రామంలో దళితులపై గతంలో దాడి చేయగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. కేసు విచారణ కొనసాగుతుండగా బాధితులను, సాక్షులను నిందితులు బెదిరించడంతో తిరిగి పుట్టినరోజు పల్లి పోలీస్ స్టేషన్లో గత కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం గ్రామంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులను అదేవిధంగా సాక్షులను పిలిచి వివరాలను సేకరించారు. ఆయన వెంట తోగుట సిఐ లతీఫ్ పోలీసు సిబ్బంది ఉన్నారు

బాధితులకు ఇండ్లు ఇవ్వండి

-కోట మైసమ్మ రోడ్డు పూర్తి చెయ్యండి
-సిద్దిపేట కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన స్థానిక నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ప్రధాన సమస్యగా మిగిలిపోయిన ఇందిరా పార్కు కోట మైసమ్మ రోడ్డు పనులు పూర్తి చేయాలని బీఆర్ ఎస్ నాయకులు నర్సింగరావు పాతబస్తీ నాయకుల తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినపత్రం అందించారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్‌లో కలిసి రోడ్డు పరిస్థితి వివరించారు. వారు మాట్లాడుతూ కోట మైసమ్మ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేసినందుకు బాధితులకు సంబంధించిన ఇండ్ల ప్రోస్టింగ్సు అందించాలని కోరారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు వెంటనే న్యాయం చేయాలని పథకాలు అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కోట మైసమ్మ రోడ్డు విస్తరణ పూర్తి కాకపోవడంతో జరుగుతున్న సంఘటనలను మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకుపోయినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ మన చౌదరికి ఫోన్ చేసి కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేయాలని బాధితులకు న్యాయం చేయాలని సూచించినట్లు చెప్పారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు కోట మైసమ్మ రోడ్డు విస్తరణపై నివేదిక ఇవ్వాలని కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ అర్ ఎస్ నాయకులు శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏండ్లు గడుస్తున్న ముందుకు సాగని రోడ్డు

- చివరకు కూలీల ఇండ్లలో ప్రాణాలు వదులుతున్న బాధితులు

నవతెలంగాణ-గజ్వేల్

ఏండ్లు గడుస్తున్న గజ్వేల్ పట్టణంలో ఇందిరాపార్క్ కోట మైసమ్మ రోడ్డు ముందుకు సాగడం లేదు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయి కూలీల ఇంట్లో ఉంటూ చివరకు ప్రాణాలు వదులుతున్నారు. రోడ్డులో ఇండ్లు పోయినవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేకపోయారు. ఇటీవల పాతబస్తీలో సక్కుబాయి అనే మహిళ కూలిన ఇంట్లో ఉంటూ చలి, వర్షానికి తరచూ చివరకు ప్రాణాలు వదిలింది. ఇలాంటి సంఘటనలు ముందుకు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు భావిస్తున్నారు. ఏడు ఏండ్లు గత ప్రభుత్వంలో రోడ్డు ముందుకు పోలేదు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం రోడ్డు విషయంలో ఇంకా చర్చించడంలోనే ఉన్నదని చెప్పాలి. స్థానిక ఢిల్లీ వాలా హోటల్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు రోడ్డు పూర్తి చేసి ఎంపీడీవో కార్యాలయం నుంచి కోర్టు కేసుల పేరిట ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డును వేయకుండానే వదిలేశారు. మురికి కాలలు నిర్మించలేకపోయారు. మురికి కాలువలో మురికి నీరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిలిచింది. దీంతో సమీప నివాస గృహాలకు జబ్బులు వస్తున్నాయి. ఇవాళ మున్సిపల్ అధికారులు ఎంపీడీవో కార్యాలయం వద్ద కొంతవరకు మురికిని తొలగించారు. ఈ రోడ్డు విషయంలో కాంట్రాక్టర్ అధికారులు చేతులు దులుపుకోవడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. రూ 12 కోట్లతో కిలోమీటర్ నర రోడ్డు పూర్తి చేయవలసింది. గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు.





రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం ఆదుకోలేకపోయింది. సుమారు 160 మంది బాధితులు ఉండగా 35 మంది వరకు డబుల్ బెడ్ రూమ్‌లో అవకాశం ఇచ్చారు. ఇండ్ల తొలగింపు మున్సిపల్ శాఖ చేపట్టి ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం జరగాలని ప్రతిపక్షం సైతం ధర్నాలు రాస్తారోకోలు చేశారు. ఇందులో సీపీఐ(ఎం) ముందుండి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. ఇండ్ల తొలగింపులో బాధితులకు ఇల్లు కేటాయించి రోడ్డు పూర్తి చేయాలని అనేకసార్లు స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి ఆ ఏరియా ప్రజలు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకపోయింది.



రోడ్డు విషయంలో అధికారులతో చర్చిస్తున్న..

ఇందిరా పార్క్ కోట మైసమ్మ రోడ్డు విషయంలో స్థానిక రోడ్డు భవనాల శాఖ అధికారులతో చర్చిస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ నవతెలంగాణతో తెలిపారు. ఇందిరమ్మ పథకంకు అనుసంధానం చేస్తూ ఈ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పై స్థలం ఉన్నవారికి ఇచ్చేందుకు పరిశీలన జరుగుతుందన్నారు. తాను సైతం నర్సారెడ్డితో వ్యక్తిగతంగా చర్చించుకున్నట్లు ఆయన చెప్పారు.

డీఏఓను కలసిన పర్టిలైజర్స్ షాపు యజమానులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని గణేష్ పల్లిలో గల పర్టిలైజర్స్ షాపు యజమానులు శనివారం జిల్లా వ్యవసాయ అధికారి(డీఏఓ)ని రాధికను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన డీలర్లులందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో అధికారులకు చూపాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రజీని కాంత్, విష్ణు వర్ధన్, మీనాక్షి ,మాజీ సర్పంచులు దుద్దెడ రాములు గౌడ్, మంజుల శ్రీరాములు, పర్టీలైజర్ యాజమానులు బల్లి శ్రీనివాస్ గుప్తా, నగేష్, పరమేశ్వర్ రెడ్డి, రాకేష్ యాదవ్, రైతులు, తదితరులున్నారు.

రాయితీపై మొక్కజొన్న విత్తనాల కేంద్రాలు ప్రారంభం





నవతెలంగాణ-మర్కుక్

యాసంగిలో మొక్కజొన్న వేసే రైతులకు ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్-మొక్కజొన్న పథకంలో భాగంగా మొక్క జోన్న విత్తనాలు రాయితీపై అందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. శనివారం మండల పరిధిలోని గణేష్‌పల్లిలో గల హనుమాన్ ఫర్టిలైజర్స్ వద్ద రాయితీపై మొక్కజొన్న విత్తనాల కేంద్రాన్ని ములుగు డివిజన్ ఏడీఏ అనిల్ కుమార్, ఏవో వసంతరావుతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. పత్తి సాగు చేసిన కొంతమంది రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందన్నారు. ఆ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు తీసుకువచ్చని తెలిపారు. విత్తనాలు అవసరమున్న రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ఫర్టిలైజర్స్, గణేష్ పల్లి నందు నాన్ సబ్సిడీ డబ్బులు చెల్లించి ఆ విత్తనాలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రజీని కాంత్, విష్ణు వర్ధన్, మీనాక్షి, మాజీ సర్పంచులు దుద్దెడ రాములు గౌడ్, మంజుల శ్రీరాములు, పర్టీలైజర్ యాజమానులు బల్లి శ్రీనివాస్ గుప్తా, నగేష్, పరమేశ్వర్ రెడ్డి, రాకేష్ యాదవ్, రైతులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ జాతీయ ఆహార భద్రత మిషన్-మొక్కజొన్న పథకంలో రాయితీపై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి ఆ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ట్రేడర్స్ , జగదేవపూర్ నందు నాన్ సబ్సిడీ డబ్బులు చెల్లించి విత్తనాలు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు భాను ప్రకాష్, కిరణ్, కృష్ణమూర్తి, రైతులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణం అసంపూర్తితో ట్రాఫీక్ కష్టాలు

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు, ఇతర అవసరాల కోసం గజ్వేల్‌కి వచ్చే ప్రజలు రోడ్లపై ట్రాఫిక్ కష్టాలతో సతమతం అవుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ బస్టాండ్ పనుల నిర్లక్ష్యం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు. బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలను తొలగించడంలో అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం ప్రయాణికులకు అందుబాటులో ఉన్న బస్టాండ్‌ను నిర్లక్ష్యంగా కూల్చివేసి ప్రయాణికులను రోడ్డుపాలు చేసిందన్నారు. బస్టాండుకు బస్సులు వచ్చి రిటర్న్ పోయే సందర్భంలో ట్రాఫిక్ కష్టాలు అధికమై ప్రమాదాలు సైతం జరుగుతున్నాయన్నారు. బస్టాండు నిర్మాణంపై ప్రయాణికులు, ప్రజలు రోడ్లపై ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా బృందం వెలుగులోకి తీసుకు వచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపి పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ చేసింది ఏమిటి..?

-నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ యాదగిరి



నవతెలంగాణ-గజ్వేల్

అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన కాంగ్రెస్ బీసీల సంక్షేమానికి ఏమి చేసిందని నాచారం టెంపుల్ మాజీ చైర్మెన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం ఆయన గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ బీసీ కులాల కోసం ఎమ్మెల్సీ కవిత ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీసీల సంక్షేమానికి కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ పెద్దపీట వేశారన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. బీసీల గురించి మాట్లాడే హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

నేడు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో జరగబోయే 54వ ఆవిర్భావన దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కోరారు. నిరంతరం విద్యారంగ సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ వేడుకల్లో జెండా ఆవిష్కరణ అనంతరం సభ కార్యక్రమము ఉంటుందని దీనికి పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరు కావాలని కోరారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొంటారని హాజరుకానున్నారు.

విద్యా, వైజ్ఞానిక మహాసభలకు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో జరుగుతుండగా టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా నాయకులు శనివారం బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలకు సిద్దిపేట జిల్లా నుంచి సుమారుగా 150 మంది బయలుదేరి వెళ్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శిలు జి.ప్రవీణ్ కుమార్, ఎం శివుడు, జిల్లా కమిటీ సభ్యులు బి. శ్రీను, ఎండి ఇస్మాయిల్, విజయ నరసింహులు, పాల్గొన్నారు.

అనుమతులు లేని డయాగ్నస్టిక్ ల్యాబ్‌లను మూసివేయాలి

- ఆర్ఎంపీలకు కమీషన్‌లు ఇస్తూ దందా..
- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.శివరాజ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్న డయాగ్నస్టిక్, ల్యాబ్ సెంటర్లను చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.శివరాజ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రయివేటు హాస్పిటల్స్ ఆర్ఎంపీ, పీఎంపీలతో ఒప్పందాలు కుదుర్చుకొని వివిధ రకాల పరీక్షలు చేయాలంటూ రక్త పరీక్షలు చేస్తున్నారన్నారు.పరీక్షల కోసం వచ్చే రోగుల నుంచి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సీజనల్ వ్యాధులు వస్తే చాలు కొందరు డయాగ్నోస్టిక్ సెంటర్లకు పండుగలా మారుతుం దన్నారు. మలేరియా, వైరల్ జ్వరాలు విస్తృతంగా వ్యాపిస్తు న్నాయని ఇటీవలి కాలంలో వైరల్ ఫీవర్‌లు, డెంగ్యు ఫీవర్లతో ప్లేట్‌లైట్స్ తగ్గి ప్రాణాల మీదకు వస్తుండడంతో రోగులు తొలుత ఆర్ఎంపీని ఆశ్రయిస్తున్నారన్నారు. ఆర్ఎంపీ లకూ కమీషన్లు ఇవ్వడం వారితో రోగులను తమ వద్దకు పంపించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. చిన్నపాటి జ్వరంతో బాధపడుతూ వారి దగ్గరకు వెళ్లితే చాలు నాడి పట్టకుండానే బీపీ, షుగర్ , మూత్రపరీక్ష చేయిం చుకొని రావాలని సూచిస్తున్నారు. చిన్న ఆసుపత్రు లయితే పరీక్షలు చేసి రూ.1000 నుంచి రూ.2వేల వరకు పెద్ద ఆసుపత్రు లయితే రూ.5వేలకు పైనే బిల్లు చేతిలో పెడితే కానీ రిపోర్టులు ఇవ్వడం లేదన్నారు. పరీక్షలు చేసి తీసుకున్న డబ్బులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు. బిల్లులు ఇవ్వకున్నా వాటికి డబ్బులు కట్టి డాక్టర్‌కు చూయించాక పరీక్షల్లో ఏమీలేదు చిన్న పాటి జ్వరమే అనే సమాధా నం వస్తోందన్నారు. ఇది ఇలా ఉంటే కొన్నిచోట్ల అర్హత గల ల్యాబ్ టెక్నీషియన్లు లేకుండానే డయా గ్నస్టిక్ సెంటర్‌లు నిర్వహి స్తుం డడంతో రక్త గ్రూప్‌లో తేడాలు వస్తున్నాయన్నారు. ఇకనైనా అన్ని ల్యాబ్ సెంటర్ లపై దాడులు నిర్వహించి రోగులను కాపాడాలని కోరారు.

వంగ రాజేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న దాతల సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. మండలంలోని జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు కానుకగా 40 మంది విద్యార్థులకు సుమారు రూ.20 వేల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను తాజా, మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి ఎంఈఓ దేశి రెడ్డి శనివారం విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు అమోఘమని, అడగగానే తన స్వంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేయడం అతని సేవాభావానికి నిదర్శనమని తెలిపారు. ఆయన చేస్తున్న సేవలు, నిరుపేదలకు అందిస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అతని సేవా దృక్పథం నేటి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని, అందుకే యువత అతని అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ యాదవ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మి, లక్ష్మణ్ నాయక్, భాస్కర్, యాదగిరి, కొమురయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాక పర్శరాములు కుమార్తె వివాహానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు మండల పరిధిలోని తాడూరు గ్రామంలో నిర్వహించిన భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల నాగేశ్వర్ రావు, జేఏసీ చైర్మెన్ వకుళా భరణం నర్సయ్య పంతులు, గదరాజు చందు, శివగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పేరుకే గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం..

- వారానికి రెండు రోజులే..





నవతెలంగాణ-గజ్వేల్

కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార సిబ్బందిని ,భవనాలను ఎక్కడ ఏర్పాటు చేయలేదు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండే రెవెన్యూ స్థాయి కార్యాలయాల్లో సరైన సిబ్బంది అధికారులు లేకపోవడం వల్ల అవి ఏర్పాటు చేసి కూడా నిరూపయోగంగానే అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ ఆర్టీఏ కార్యాలయం ఇదే పరిస్థితి వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు గజ్వేల్‌లో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ వినియోదారులకు ఏమాత్రం వినియోగంగా లేదు. వారానికి రెండు రోజులు మాత్రమే గజ్వేల్‌లో సేవలు అందిస్తున్నారు. దీంతో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిగతా ఐదు రోజులు పనుల కోసం సిద్దిపేటకు వెళ్ళవలసి వస్తుంది. బోర్డు పెట్టి అంతంత సేవలు అందిస్తున్నారని, కేసీఆర్ హయాంలోనే పూర్తిస్థాయి కార్యాలయం ఏర్పాటు కాకపోవడం విమర్శలకు దారితీస్తుంది. గజ్వేల్ డివిజన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం, రవాణ శాఖ అధికారులు సేవలను అందిస్తున్నారు. ఈ రోజుల్లో ఎంవీఐలు అందుబాటులో ఉంచుతూ డ్రైవింగ్ లైసెన్స్, వాహ న రిజిస్ట్రేషన్ ఇతరత్రా సేవలు అందుతు న్నాయి. మిగతా రోజుల్లో సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇటీవల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షే మశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ దృష్టికి సమస్యలు తీసుకుపోయి పూర్తిస్థాయి ఆర్టీఏ సేవలు అందు బాటులోకి వస్తాయని జిల్లావాసులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. అన్ని నియోజక వర్గాలకు ప్రాధా న్యత ఇవ్వాలని, ఆర్టీఏ కార్యాలయంతో పాటుగా శాశ్వత భవనాలను మంజూరు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీఓ కార్యాలయాన్ని కొత్త బస్టాండ్‌లో మార్పుకు కృషి

ప్రస్తుతం గజ్వేల్ ఆర్టీవో కార్యాలయం క్రీడా స్టేడియంలో కొనసాగిస్తున్నారు. అయితే శాశ్వతంగా గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ వృధా అవుతుందని అందులోకి మార్చేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేస్తా. అంతే కాకుండా పూర్తి స్థాయిలో ఆర్టీఏ కార్యాలయం ఉండే విధంగా ప్రయత్నం చేస్తా.

-మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నేషనల్ హైవే రోడ్డు పనుల అలసత్వంపై ఆగ్రహం

-పనులను పరిశీలించిన అధికారులు
-పండుగలోపు పూర్తి చేయాలి
-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-కొండపాక

సూర్యాపేట జాతీయ రహదారి నిర్మాణ పనుల అలసత్వంపై నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద చేర్యాల నుంచి దుద్దెడ వరకు జరిగిన రోడ్ పనులను శనివారం పరిశీలించారు. వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయడంలో అలసత్వం పనికిరాదని వెంటనే పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ లోపు పనులన్నీ పూర్తి చేయాలని తెలిపాడు. ఆయన వెంట డి ఈ రాజారాం తదితర అధికారులు ఉన్నారు.

ఇంచార్జి ఎంపీడీవోగా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల ఇంచార్జి ఎంపీడీవోగా వి.ప్రభాకర్ రావును నియమిస్తూ సీఈవో ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న బి.లక్ష్మప్ప 15 రోజుల పాటు మెడికల్ లీవ్‌పై వెళ్ళాడు. పనుల్లో జాప్యం జరగకుండా కార్యాలయ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న ప్రభాకర్ రావుకు ఇంచార్జి ఎంపీడీవోగా భాద్యతలు అప్పగించారు.

రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్లు..పొంచి ఉన్న ప్రమాదం

-ట్రాన్స్ఫార్మర్లను పక్కకు మార్చేందుకు విద్యుత్ స్తంభం ఏర్పాటు
-ట్రాన్స్ఫార్మర్లను మార్చడంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో రోడ్డు పక్కనే ప్రమాదకరంగా రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి. దీంతో ప్రజలు ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ రోడ్డుపై ప్రయాణం చేయాల్సి వస్తుంది. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్లను రోడ్డుపక్క నుంచి తొలగించేందుకు వేరే విద్యుత్ స్తంభాన్ని నాటి నెలలు గడుస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వేరే విద్యుత్ స్తంభానికి బిగించేందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అక్కడి నుంచి తీసివేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదం జరగక ముందే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను నూతనంగా వేసిన విద్యుత్ పోలుకు బిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పొద్దు తిరుగుడు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

-మండల వ్యవసాయ అధికారి మోహన్



నవతెలంగాణ-తొగుట

పువ్వు విచ్చుకున్న 10 రోజులకు మందు పిచికారీ చేయలని మండల వ్యవసాయ అధికారి మోహన్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో గంగసాని మళ్ళా రెడ్డి రైతు యొక్క పొద్దు తిరుగుడు పంటలో స్టెమ్ గిర్డ్ అనే పురుగు పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ లండసైహలోత్రిణ్ణ9.5శాతం,థియోమేథక్సిన్ 12.6 (అలికా సిజెంట వారి)80 మి.లీ ఒక ఎకరాకు 200 లీటర్ల నీటికి కలిపి పువ్వు కాడ వెనక భాగంలో పడే విధంగా పిచికారీ చేయాలని తెలిపారు. పూత దశలో ఉన్న పంటలో పువ్వు విచ్చుకున్న 10 రోజులకు మందు పిచికారీ చేయాలన్నారు. ఈ పురుగు వలన పువ్వు కాడ కింద 2 ఇంచుల భాగంలో కాడ కట్ చేయడం వలన పువ్వు కింద పడిపోతుందని వివరించారు. క్షేత్ర సందర్శనలో రైతులు మల్లరెడ్డి, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న మాదాసు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శనివారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవీ రవీందర్, చంద్రమోహన్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్, దుర్గయ్య, కొమురయ్య, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి..పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త సొగల కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, శనివారం పరామర్శించి కిష్టయ్య పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, దూల్మిట్ట, బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, రేబర్తి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, సుందరగిరి పరుశరాములు గౌడ్, మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా టేకు చెట్ల నరికివేత



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి ఉన్నత పాఠశాలలో టేక్ చెట్లను ఎలాంటి అనుమ తులు లేకుండా అక్రమంగా నరికి వేసినట్లు హుస్నాబాద్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బైరాన్ పల్లి పాఠశాలలో అక్రమంగా టేకు చెట్లను నరికి వేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లింగమూర్తి, ఆదేశాల మేరకు తాను బైరాన్ పల్లి గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. పాఠశాలలోని మూడు టేక్ చెట్లను గ్రామ మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్, నరికి వేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి జరిమానా వేయనున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కృష్ణారెడ్డి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని రామవరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రిక్కల కృష్ణారెడ్డి కుమారుడు సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, వైస్ చైర్మెన్ ఎగ్గిడి ఐలయ్య, డైరెక్టర్ బుర్ర ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వనపర్తి నరేష్ శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, నరేష్, ఎండి హాజీమియా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలోని ఇందిరమ్మ ఇండ్ల వివరాలు గల్లంతు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కొంతమంది వివరాలు లేవని, వారిని తిరిగి లిస్ట్‌లో చేర్చాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు అర్షద్ మాట్లాడుతూ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కమిషనర్ స్పందించారని, అందరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం



నవతెలంగాణ- దుబ్బాక

ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ఆ వాహనం పూర్తిగా దగ్ధమైన ఘటన దుబాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు ఎండీ.ముస్తఫా, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తఫాకు చెందిన మాఇస్రో బైక్‌ను ఎప్పటిలాగే తన ఇంటి ముందర నిలిపాడు. శుక్రవారం అర్ధరాత్రి బురఖా ధరించిన గుర్తు తెలియని దుండగుడు తన వెంట తెచ్చుకున్న పెట్రోలు బైక్‌పై పోసి దగ్ధం చేసిన ఘటన ఆ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ ఇంటి వద్దనున్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. బైక్ పూర్తిగా దగ్ధం అయింది. కాగా ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ సంధాని తెలిపారు.

యూనివర్సిటీలో రమేష్ మిమిక్రీ ప్రదర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

చంద్రముఖి ఆర్ట్స్ క్రియేషన్ వారి ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణు మాధవ్ జన్మదిన పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివ ర్సిటీలో నందమూరి తారకరామా రావు ఆడిటోరియంలో సిద్దిపేటకు చెందిన మిమిక్రీ రమేష్ మిమిక్రీ ప్రదర్శన ఇచ్చారు. అనంతరం రమేష్‌ను జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్, రాకింగ్ రాకేష్ , చంద్రముఖి చంద్రశేఖర్ లు మెమెంటో, సర్టిఫికెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మిమిక్రీ చంద్రముఖి చంద్రశేఖర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

హిందూ ధర్మ జాగృతి మహాసభను విజయవంతం చేయాలి

-కామారెడ్డి గురుమెట్ మహాదేవ్



నవతెలంగాణ-గజ్వేల్

సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ విజయవంతం చేయాలని కామారెడ్డి గురుమెట్ మహాదేవ్ స్వామి అన్నారు. శనివారం గజ్వేల్ లోని సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో సనాతన హిందూ ధర్మజాగృతి మహాసభ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహాదేవ్ స్వామి, హైందవ సోదరులు మాట్లాడుతూ నా దేశం, నా ధర్మం సనాతన బోర్డు మా లక్ష్యం అని జనవరి 19వ తేదీన సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హిందువులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, పీఠాధిపతులు ,హైందవ సోదరులు, పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల్ని పర్మనెంట్ చేసి, మల్టీపర్పస్ విధానం రద్దుచేసి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా టోకెన్ సమ్మె రెండో రోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు 6 నుంచి నెలల పెండింగ్ వేతనాలు చెల్లింపులు జరపలేదని, దీంతో కుటుంబ పోషణ భారం అవుతుందని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాల వలన రాష్ట్రంలో 100కు పైబడి కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు సరఫరా లో పనులు చేస్తూ చనిపోయారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వేతనాలకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా పర్మినెంట్ చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.10 లక్షలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని కోరుతూ శనివారం విధులను బహిష్కరిస్తూ టోకెన్ సమ్మె నిర్వహించామన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నూతన ఏడాది 2025లో మొదటి వారంలోనే నిరవ ధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, సీఐటీయూ జిల్లా నాయకులు అమ్ముల బాల్నర్సయ్య, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బర్మ కొమురయ్య తునికి మహేష్, జిల్లా నాయకులు బాకీ యాదగిరి, రాజనర్సు, అండాలు, రాజమౌళి, పాల్గొన్నారు.

వార్డుల్లో తడి, పొడి చెత్త పై అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 04, 16 వ వార్డ్‌ల్లోని తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్స్ తలకొక్కుల భాగ్యలక్ష్మీ దుర్గ ప్రసాద్, పంబాల అర్చన శివ కుమార్‌తో కలిసి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్మన్ రాజమౌళి అన్నారు. తడి పొడి, హానికర చెత్త సేకరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కీ కృషి చేయాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాటిలో కూడా ప్లాస్టిక్ కానీ, డైపర్లను గాని ఇతర వస్తువులను వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, వార్డ్ అధ్యక్షులు, నాయకులు, వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

19వ రోజు సమ్మె చేసిన పట్టించుకోని ప్రభుత్వం

- రాష్ట్ర సంఘం అధ్యక్షులు దుండిగల్ యాదగిరి
- జిల్లా సంఘం అధ్యక్షులు జాలిగామ బాలకిషన్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 19వ రోజు సమ్మెలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్ మాట్లాడుతూ కొన్ని ఏండ్లుగా కష్టపడి చదివినా 20 ఏళ్ల సర్వీస్ ఇచ్చినా ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతాభావంలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సేవలను గుర్తించి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. శనివారం వివిధమైన పద్ధతిలో అందరూ నల్ల చొక్కాలు, దుస్తులు ధరించి నిరసన తెలుపటం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు అందరు కలిసి చీపుర్లతో చెత్త లేకుండా రోడ్డు ఊడ్చి ప్రభుత్వానికి నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్, ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్, మహిళా అధ్యక్షులు వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు సురేందర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య



నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లాలో అత్యధిక గ్రామాల్లో గ్రామీణ హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని ఐకేపీ, రైస్ మిల్లు, ఐరన్ సిమెంట్ డిపోల్లో పనిచేస్తున్నారని వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం వెలికట్ట చౌరస్తా వద్ద హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వెంటనే ప్రభుత్వంలు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాడ్యుటీ, పెన్షన్స్, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్హులైన హమాలి కార్మికులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, 50 ఏండ్లు పైబడిన వారందరికీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన హమాలి కార్మికులకు రూ.10 లక్షల నష్టపరిహారం, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, పిల్లల చదువులకు స్కాలర్షిప్ ఇవ్వాలన్నారు. హమాలీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశంలో అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షులు ఎర్రబోయిన కనకయ్య, సీఐటీయూ మండల అధ్యక్షులు బర్మా కొమురయ్య, సీఐటీయూ నాయకులు జగపతి నాగరాజు, ఎండి బాబా, హమాలీ కార్మికులు కొమురయ్య, నర్సింహులు యాదగిరి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ బాలుర విద్యా సౌదంలోని డిగ్రీ కళాశాలలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి అశ్రునివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ గణపతి రావు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన సంస్కరణల ఫలితంగానే మన దేశాన్ని సంపద సృష్టిలో అగ్ర రాజ్యాలతో పోటీపడే విధంగా చేయడంలో ఆయన కృషి, ప్రధానమంత్రిగా రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్, గ్రామీణ ఉపాధి హామీ పథకం, అమెరికాతో పౌర అణు ఒప్పందం, ఆర్‌బీఐ గవర్నర్‌గా ఆయన సేవలు మరువలేని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా ఆయన పాత్రను తెలంగాణ సమాజం జీవించినంత కాలం మర్చిపోదన్నారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను గుర్తించిన భారతదేశం పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో భారత ప్రభుత్వం ఆయన్ని సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ డా. మహేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్. కో-ఆర్డినేటర్స్ డా. రామచంద్రం, డా. మహేందర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మన్మోహన్ సింగ్ సంతాపదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, భూపతి గౌడ్‌లు మాట్లాడుతూ భారతదేశనికి, కాంగ్రెస్ పార్టీకి ఆయన మరణం తీరని లోటని, దేశ చరిత్ర లో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా నిలపెట్టిన నాయకుడు అని అన్నారు. విద్య హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆయన సిద్ధాంతాలను కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు నరసయ్య, రాజమల్లు, నర్సింలు, బాలన్న పాల్గొన్నారు.

రూ.12 వేల పథకానికి మార్గదర్శకాలు రూపొందించాలి

- డీబీఎఫ్ ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్ ఎంపీడీఓకి, గజ్వేల్ ఆర్‌డీఓకి వినతి
- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-జగదేవపూర్

భూమి లేని ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని కోరుతూ శనివారం డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్ ఎంపీడీఓ యాదగిరికి , గజ్వేల్ ఆర్‌డీఓ చంద్రకళకు వినతిపత్రాలు ద్వారా ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందజెస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన సభల్లో కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లను సైతం కేటాయించారన్నారు. ఇటీవల డీప్యూటీ సీఎం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 నుంచి అమలు చేస్తామని వేర్వేరుగా ప్రకటించినప్పటికి ఈ పథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదన్నారు. పత్రికల్లో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి, ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చెసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది ప్రచారం జరుగుతుందన్నారు. కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సాయం అందజెస్తే లక్షలాది మంది కూలీలు నష్టపోతారన్నారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్దిష్ట ప్రతిపాదనలను మీ ముందు వుంచుతున్నామన్నారు.

డీబీఎఫ్ ప్రతిపాదనలు

భూమిలేని, ఒక ఎకరంలోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలి. ఉపాధి హామీ పథకం లో వంద రోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హామి జాబ్ కార్డులో పెర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చెయాలి. విడతలో వారిగా కాకుండా ఒకెసారి రూ.12 వేలు చెల్లించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల రూ.3 వేలు చెల్లించాలని కొరుతున్నాం. పట్టణ,మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలి. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలి.

చివరి దుక్కిలో జింకు, భాస్వరం ఎరువులు కలిపి వేయకూడదు



నవతెలంగాణ-తొగుట

చివరి దుక్కిలో జింకు, భాస్వరం ఎరువులు కలిపి వినియోగించడం వలన అనేక సమస్యలు వస్తాయని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున తెలిపారు. శనివారం మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి గ్రామ రైతు పన్యాల భాస్కర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చలి ఎక్కువగా ఉండడం వలన వరిలో జింక్ పోషక లోపం వస్తుందన్నారు. నాటు వేసేటప్పుడు జింక్, భాస్వరం ఎరువులు చివరి దుక్కిలో ఒకేసారి కలిపి వినియోగించడం వలన భూమిలో కలిసి జింక్ సల్ఫేట్‌గా మారుతాయని తెలిపారు. ఇలా మారడంతో మొక్కకు కావలసిన జింక్, భాస్వరం అందకుండా పోతుందని, కావున రైతులు చివరి దుక్కిలో భాస్వరం ఎరువులు వేసుకోవాలని చెప్పారు. నాటు వేసే నాలుగు నుంచి ఐదు రోజుల ముందు ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి, లేదా నాటు వేసిన 10-15 రోజుల తర్వాత చిలేటెడ్ జింక్ పిచికారి చేసుకోవా లని కోరారు. భాస్వరం, జింక్‌ను విడిగా వినియోగించాలి, అదేవిధంగా వరి నాటు వేసేటప్పుడు ఒక చదరపు మీటరులో 30 నుంచి 33 మొక్కలు పెడుతున్నారు. కానీ స్వల్పకాలిక లేద మధ్య కాలిక రకాలకు ఒక చదరపు మీటరులో 40 నుంచి 44 మొక్కలు నారు పెట్టినట్లైయితే అధిక దిగుబడి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల మేర ఖాళీ ప్రదేశాన్ని వదిలేయాలని తెలిపారు. వానాకాలంలో తూర్పు, పడమర దిశలో యాసంగిలో ఉత్తరం, దక్షిణం దిశలో కాలిబాటలు తీయడంతో పిలకల అడుగు వరకు గాలి, ఎండ ప్రవేశించి పురుగు ఉధృతి తక్కువయ్యే అవకాశం ఉంటుంది. ఈ విధంగా సుడి దోమ ఉధృతి తగ్గించవచ్చు అని తెలిపారు.

కేరళ స్కూల్ విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర సందర్శన

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులను శనివారం పాఠశాల యాజమాన్యం వ్యవసాయ దారులకు పంట వ్యర్థాల కాల్చివేతపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ క్షేత్ర సందర్శన చేశారు. ఎస్ఎల్ఎం స్టూడెంట్ మూమెంట్ ద్వారా నాగారం గ్రామంలోని కుమారస్వామి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో కొయ్య కాలు, గోధుమ, మొక్కజొన్న కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం జరుగుతుందని వివరించారు. నేలను సారవంతం చేసే వివిధ రకాల సూక్ష్మజీవులు చనిపోతాయని అప్పుడు నేల నిస్సారవంతం అవుతుందని పేర్కొన్నారు. నేలను సారవంతం చేయడానికి హ్యాపీ సీడర్ అనే మిషను ట్రాక్టర్కు అమర్చి కలియ దున్నటం ద్వారా, వేస్ట్ డీకంపోజర్ వంటివి వ్యవసాయ వ్యర్థాల పైన స్ప్రే చేయడం ద్వారా కంపోస్ట్ గా మారి భూమి యొక్క సారం పెరుగుతుందన్నారు. ఎరువుల అవసరం లేకుండా పంటలు దిగుబడి అధికంగా వస్తుందని వ్యవసాయ వ్యర్థాలు కాల్చడం ద్వారా వానపాములు, భూమికి ఉపయోగపడే సూక్ష్మజీవులు నశిస్తాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లే శైలెందర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,వెంకటేష్, మధుమిత, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-దౌల్తాబాద్

అప్పుల బాధతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కానుగుల రమేష్ (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో నూతన ఇల్లు నిర్మాణం, కుటుంబం అవసరాలు, వ్యవసాయం కోసం అప్పులు చేయగా, ఆ అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులతో అప్పుడప్పుడు మనస్తాపం చెందేవాడు. శనివారం తీవ్ర మనస్థాపం చెంది జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు విషయం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కానుగుల శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు

నేడే కొమురవెల్లి మల్లన్న కళ్యాణం



నవతెలంగాణ-కొమురవెల్లి

నేడే మల్లన్న కళ్యాణానికి కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద తోటబావి ప్రాంగణం ఘనంగా ముస్తాబయింది. కొమురవెల్లిలో మల్లన్న కళ్యాణంను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు అంతా సిద్ధం చేశారు. కొమురవెల్లి మల్లన్న కళ్యాణం సందర్భంగా ప్రభుత్వం తరుపున మల్లన్న స్వామికి, మేడలాదేవి, గొల్లకేతమ్మ అమ్మవార్లకు మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు స్వామికి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించనున్నారు. మల్లన్న కళ్యాణంను కాశి మహా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008జగద్గురు డా,, మల్లికార్జున విశ్వరాధ్య శివాచార్య భగవత్పాదుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మల్లన్న కళ్యాణాని తిలకించడానికి సుమారు 30 వేల మంది భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు మల్లికార్జున స్వామి రథోత్సవం నిర్వహించడంతో కళ్యాణ తంతు ముగిస్తుంది.

మల్లన్న కళ్యాణం ఏర్పాట్లు..

మల్లన్న కళ్యాణంకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కొమురవెల్లిలోని ఆలయ రాజగోపురం, ప్రహరీ గోడలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాజగోపురం నుంచి తోటబావి వరకు బట్టలతో శాదియానా పందిళ్ళు వేసి అందంగా తీర్చిదిద్దారు. కళ్యాణ మండపంలో వివిఐపిలకు, విఐపి, డోనర్స్, భక్తులు తిలకించేందుకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. భక్తుల కోసం మంచినీరు, చలువ పందిళ్ళు వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు చేశారు. రతిబియ్యం సేకరణతో కళ్యాణ తంతు ప్రారంభం..కొమురవెల్లి మల్లన్న కళ్యాణం సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున జరిగే దృష్టి కుంభాలలో వినియోగించేందుకు రతి బియ్యాన్ని ఊరేగింపుగా మేళ తాళాలతో ఆలయ అర్చకులు సేకరించారు.

మల్లన్న కళ్యాణంకు పటిష్టమైన బందోబస్తు

కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్ర రావు, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, సిద్దిపేట ఏసీపి మధు, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, చేర్యాల సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ రాజు, కళ్యాణం జరుగు తోటబావి వద్ద కల్యాణ మండపం, పరిసర ప్రాంతాలను వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్, దర్శన ప్రదేశాలలో బందోబస్తును 4 సెక్టార్లుగా విభజించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. టెంపుల్ ఆవరణలో 75 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేశారు. ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఆరుగురు ఏసీపీలు, 25 మంది సిఐలు, 26 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, మహిళ హెూంగార్డులు, బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం 361 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, అకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను సిబ్బంది వివరాలను రిజిస్ట్రే షన్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్, సిబ్బంది ఉన్నారు.